క్లుప్తంగా

దివ్యాంగ విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యం



భవిత కేంద్రం రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

జరుగుమల్లి(సింగరాయకొండ): దివ్యాంగ విద్యార్థులను తోటి విద్యార్థులతో సమానంగా చదువుకునేలా తీర్చిదిద్దడమే భవిత కేంద్రాల లక్ష్యమని సమగ్ర శిక్ష డీఈ కోఆర్డినేటర్ నాగేంద్ర నాయక్ అన్నారు. జరుగుమల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం రికార్డులను పరిశీలించి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ మసనం జాలరత్నం, రిసోర్స్ పర్సన్ ఎస్ నరసయ్య, హెచ్ఎం ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు



అనంతవరంలో సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్

టంగుటూరు: బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని వక్తలు పేర్కొన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఏవీఎస్ రాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, ఎంపీటీసీ కోటేశ్వరరావు, శారీమందిర్ వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి నరేష్‌వర్మ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి రంగా జయంతి



పొన్నలూరులో రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యల్లమంద

పొన్నలూరు: పొన్నలూరులో వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గ కాపు సంఘం నాయకుడు తాటి యల్లమంద రంగా చిత్ర పటానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకు నిరంతరం కృషి చేసిన వ్యక్తి రంగా అన్నారు. పేదల పక్షాన నిలబడి ఆయన చేసిన పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యం పెంపునకు కృషి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ కొండారెడ్డి

సీఎస్‌పురం(పామూరు): విద్యాశక్తి కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో నైపుణ్యం పెంపుకు కృషిచేస్తున్నట్లు ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐటీ మద్రాస్ సహకారంతో ఉన్నత పాఠశాలల్లో విద్యాశక్తి కార్యక్రమం అమలవుతోందన్నారు. దీనిద్వారా ఉపాధ్యాయులకు కెపాసిటి బిల్డింగ్ మీద, విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ మీద శిక్షణ ఇస్తారన్నారు. అదేవిధంగా రెమిడియల్ బోధనకూడా ఐఐటీ మద్రాసు ప్రొఫెసర్ల ద్వారా ఆన్‌లైన్‌లో విద్యాశక్తిలో భాగంగా అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం షేక్.ఖాదరున్నీసాబేగం, సీఆర్‌పి వల్లంశెట్టి సతీష్ పాల్గొన్నారు.

టోల్‌గేట్ ఉద్యోగులకు సన్మానం



బహుమతులు అందుకుంటున్న సిబ్బంది

టంగుటూరు: సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ ఇంటర్‌ప్రైస్ నిర్వహణలో రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక టోల్ ప్లాజా వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈఎల్ యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఉద్యోగుల సేవలను గుర్తించి సన్మానం నిర్వహించి, జ్ఞాపిక మెమెంటోలతో ప్రశంసించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించి బహుమతులు అందించారు. చిన్నారులు చేత భరతనాట్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో కేవీఎస్ఆర్ మూర్తి, జైరాం, అమరబాబు, తదితరులు పాల్గొన్నారు.

చౌక దుకాణాలపై కొరవడిన పర్యవేక్షణ

- ఇష్టారీతిన వ్యవహరిస్తున్న డీలర్లు

కొండపి:

చౌక దుకాణాలపై అధికారులు పర్యవేక్షణ కొరవడింది. దీంతో డీలర్‌లు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు సరుకులను లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉంది. డీలర్‌లు సమయపాలన పాటించడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఎప్పుడు దుకాణాలు తెరుస్తారో తెలియక దుకాణాలకు వచ్చి వెనుదిరుగుతున్నారు. గత ప్రభుత్వంలో రేషన్ బండి ఇంటికి వచ్చి రేషన్ ఇచ్చేవారని ఇప్పుడు రేషన్ షాప్ దగ్గర కి వెళితే ఎప్పుడు ఉంటున్నారో కూడా అర్థం గాక వెనుతిరుగుతున్నామని వాపోతున్నారు. రేషన్ ఇచ్చే సమయంలో కాటా మీద డబ్బా పెట్టి తూకం చూస్తున్నారని దానివలన బియ్యం నష్టపోతున్నామని తెలిపారు. ఎక్కువ రేషన్ బియ్యం తీసుకునే వారికి అందులో సగం బియ్యం ఇచ్చి మిగిలిన సగం బియ్యానికి కేజీకి రూ.10 చొప్పున చెల్లిస్తున్నారు. అడిగితే బియ్యం లేవని చెబుతున్నారని, గట్టిగా అడిగితే మీకు ఈ దుకాణంలో పేరు లేదు కావున రేషన్ ఇవ్వమని చెప్తున్నారని వాపోతున్నారు. రేషన్ దుకాణాలపై పర్యవేక్షణ లేకపోవడంతో ఇదంతా జరుగుతోందని అధికారులు తక్షణమే పర్యవేక్షణ జరిపి లబ్ధిదారులకు సకాలంలో రేషనందే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



ఉదయం 9 గంటలకు మూసివేసి ఉన్న చౌక దుకాణం

డీటీ రవి కుమార్ వివరణ..

ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్‌ను వివరణ కోరగా అటువంటి రేషన్ దుకాణాలను గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, లబ్ధిదారులకు రేషన్ అందే విధంగా రేషన్ డీలర్లతో మాట్లాడతామని తెలిపారు.

11న వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: ఈనెల 11వ తేదీనకొండపి మండల కేంద్రంలో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమంపై సమావేశంతో పాటు, పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి, పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య, విశిష్ట అతిథులుగా రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, జిల్లా పరిశీలకులు కారుమూరి నాగేశ్వరరావు, దర్శి ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంటు పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి పి అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి ఆర్కే రోజా, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, చీరాల నియోజకవర్గ పరిశీలకుడు కరణం వెంకటేష్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో భాగంగా కే ఉప్పలపాడు నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని వివరించారు. కార్యక్రమానికి పార్టీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరు తప్పక హాజరు కావాల్సిందేనని వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, బచ్చల కోటేశ్వరరావు, ఇనకొల్లు సుబ్బారెడ్డి, పార్టీ ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

వెలిగండ్ల(కనిగిరిరూరల్): మండలంలోని గుమ్మళ్ళకర్ర ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున ఇద్దరికి రూ.20 వేలను శుక్రవారం వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆర్థిక సాయం చేశారు. కాలనీలో పక్షవాతంతో బాధపడుతున్న కుమ్మరికుంట డేవిడ్‌కు రూ.10 వేలు, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కుమ్మరికుంట దానియేలుకు రూ.10 వేలు నగదును దద్దాల అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, జీ ఆదినారాయణరెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, జీ అనిల్ కుమార్, చెన్న కృష్ణా, మేడం ఆదినారాణరెడ్డి, చెన్న కృష్ణా, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, రామిరెడ్డి బాలనారాయణ, శ్యామల ప్రసాద్, తాతపుడి నాని, విమలమ్మ, మనేపల్లి ఏసయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే జాళ్లపాలెం గ్రామంలో సప్పేర్ల శిలువయ్య భార్య జయమ్మ, అల్లుడు తాతపుడి నాను ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందచేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

బాబా ఆలయంలో దద్దాల ప్రత్యేక పూజలు



బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరిరూరల్: స్థానిక షిరిడి సాయి బాబా దేవస్థానంలో జరుగుతున్న అఖండ సాయి సప్తహ వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో నియమ నిష్ఠలతో స్వామి వారికి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పరపు సత్యాలు ఆధ్వర్యంలో కమిటీ నాయకులు వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, జీ ఆదినారాయణరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, రాచపుడి మాణిక్యరావు, ఎస్కే జిలాని బాషా, రామనబోయిన శ్రీను, చింతం శ్రీను, దేవకి రాజీవ్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సిగా కృష్ణారావు, యర్రబల్లి దేవరాజ్, భూమిరెడ్డి కొండారెడ్డి, తొగురు పిచ్చయ్య, బచ్చు వెంగళరావు, ఫణిబాబు, టీ వెంకటేశ్వర్లు, నరేష్, మార్తాల వెంకటేశ్వర్లు, మీరావలి, రాజు, పలుకూరి భాస్కర్, ముత్యాల ప్రతాప్, రమేష్‌రెడ్డి, చాంద్ బాషా, షకీల, సుస్మిత, వెంకట్, ఈర్ల శ్రీను, మొటు తదితరులు పాల్గొన్నారు.

పీర్ల చావిడ్లలో ప్రత్యేక పూజలు

వెలిగండ్ల,(కనిగిరిరూరల్): మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా మండలంలోని జాళ్లపాలెం పీర్లచావిడిలో కొలువు తీరిన వివిధ నామ కరణాలు కలిగిన హజరతలకు దద్దాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గుంటక తిరుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, శ్యామల కృష్ణారెడ్డి, వై నాగూర్ యాదవ్, ఆవుల తిరుపతిరెడ్డి(ఏటీఆర్), పొల్ల సుబ్రహ్మణ్యం, చిన పీరయ్య, అంజి, అనిల్ బాబు, లింగాల సురేష్, సిద్ధయ్య, మర్రి వెంకట నారాయణ, ఎం నారాయణ, చెన్న కృష్ణా, వెంకట స్వామి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా చిన్నషరిగత్తు

హనుమంతునిపాడు: మండలంలో మొహర్రం సందర్భంగా చిన్న షరిగత్తు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహమ్మదాపురం, వాలిచర్ల, హాజీపురం, రామాయిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, వీరరాంపురం గ్రామాల్లో పీర్లను ముస్తాబు చేసి మేళతాళాలతో పీర్లను ఎత్తుకొని గ్రామోత్సవం నిర్వహించారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పీర్లకు కొబ్బర కాయలు కొట్టి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యుత్ లేక ఎండుతున్న పశుగ్రాసం



విద్యుత్ అందించాలని సమస్యను చెప్తున్న రైతులు

పీసీపల్లి: అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పశుగ్రాసం ఎండిపోతోంది. మండల పరిధిలోని గోపవరపువారిపల్లి సమీపంలో ఉన్న సుమారు 2 ట్రాన్స్‌ఫార్మర్‌లకు కరెంటు లేక రెండు నెలలు దాటుతోంది. జంపర్లు పోయి ట్రాన్స్‌ఫార్మర్‌లు పనిచేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పచ్చగా ఉన్న గడ్డి మళ్లీ ఎండిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన లైన్‌మెన్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మూల మాధవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, చింపు బుల్‌రెడ్డి, గోపాలపు తిరుపతయ్య, గోపారం చెన్నయ్య, సంఘన మాలకొండయ్య తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న ముల్ల చెట్లను తొలగించడానికి ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌కు రూ.600 చెల్లించాలమని చెప్పారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో మరమ్మతులు చేసి విద్యుత్ అందించాలని రైతులు కోరుతున్నారు

పొగాకులో అన్యపదార్థాలు లేకుంటే అధిక రేటు

టంగుటూరు: రైతులు గ్రేడింగ్ సమయంలో పొగాకులో అన్యపదార్థాలు లేకుండా చూసుకోవాలి.. అలాంటి పొగాకు బేళ్లకు అధిక ధరలు పొందవచ్చని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం రైతులకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం నిర్వహించిన వేలంలో కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 884 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 633 కొనుగోలు జరిగగా, 221 బేళ్లు తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ.280 కాగా, కనిష్ట ధర రూ.160 పలకగా, సరాసరి రూ. 213.04 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 23 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

266 బేళ్ల తిరస్కరణ

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వేలంలో 266 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణ అధికారి జి. సునీల్‌కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు 1124 బేళ్లను వేలానికి తీసుకుని వచ్చారు. అందులో 858 బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారుల వివిధ కారణాలతో 266 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర కేజీ రూ.160, సరాసరి ధర కేజీ రూ 229.30గా నమోదైంది. వేలంలో 20 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేసి వైఎస్సార్ సీపీ జెండా ఎగురేద్దాం



మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరిరూరల్: మనమంతా సమష్టిగా పనిచేద్దాం.. రాబోయే ఎన్నికల్లో కనిగిరి కోటపై వైఎస్సార్ జెండా ఎగురవేసి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి హెచ్ఎంపాడు, పీసీపల్లి మండలాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంపై, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం చేసేందుకు చేపట్టాల్సిన ప్రణాళికపై దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

సింగరాయకొండ: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం శుక్రవారం నియోజకవర్గంలోని మర్రిపూడి, టంగుటూరు మండల కమిటీలను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మర్రిపూడి మండల ఉపాధ్యక్షుడిగా జీ పిచ్చయ్య, ఎస్ ఏసోబు, ప్రదాన కార్యదర్శిగా బీ వెంకటరెడ్డి, కె రామకోటయ్య, కే విజయ్, ఓ నారాయణరెడ్డి, కార్యదర్శులుగా బీ లూకయ్య, బత్తుల రామయ్య, ఏ శింగారెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బీ ముసలారెడ్డి, పాలుగుండ్ల సుబ్బారెడ్డి, తాళ్ల వెంకటేశ్వరరెడ్డి, బత్తుల చిన్న నరశింహం, ఎనిమిరెడ్డి యలమందారెడ్డి, కారంపూడి నాగేశ్వరరావు, మారెడ్డి సుబ్బారెడ్డి, జి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ సురేష్, ఒరిగాల శ్రీనివాసరెడ్డి, గంగవరపు వేణు, మాకినేని శ్రీనివాసరావు, గంగవరపు కృష్ణమూర్తి, షేక్ మస్తాన్, రావూరి వెంకటేశ్వర్లు, ఎం వెంకటేశ్వర్లు.

– టంగుటూరు మండల ఉపాధ్యక్షుడిగా జీ వెంకటరెడ్డి, పులిచెర్ల కోటయ్య, ప్రధాన కార్యదర్శిగా వాకా వెంకట కృష్ణారెడ్డి, నంబూరి అశోక్, మర్రి భాస్కరరెడ్డి, ఎం విష్ణు, కార్యదర్శులుగా సింగమనేని బ్రహ్మయ్య, అక్కుల శ్రీనివాసరెడ్డి, కొమ్ము బాబూరావు, నీరుకొండ శింగయ్య, గుంతోటి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఈద వెంకటరెడ్డి, ఆర్ వెంకటనారాయణ, ఈదర అమర్‌నాథ్ చౌదరి, వల్లంరెడ్డి నరశింహారెడ్డి, జి వెంకటేశ్వరరావు, అద్దంకి వెంకట దినేష్, నర్రా శ్రీనివాసరావు, కుందం శ్రీనివాసరెడ్డి, నల్లమలపు శ్రీరాములు, లింగారెడ్డి సురేంద్రరెడ్డి, ఉప్పలపాటి సుబ్బరాజు, తమ్మినేని లక్ష్మీనరశింహాస్వామి, బెజవాడ రమేష్ బాబు, మేడికొండ రాములు, వాకా కుమార్‌రెడ్డిలు ఎంపిక చేశారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలి



సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో జయమణి

సింగరాయకొండ: ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో జయమణి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే ప్రతి ఒక్కరికీ ఈ–కేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈ–కేవైసీ లేని వారికి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు దక్కవని తెలిపారు. ఆధార్‌కార్డు లేని పిల్లలకు ఆధార్ కార్డులు ఇప్పించాలని, చాలా మందికి జనన ధ్రువీకరణ పత్రం లేక పాఠశాలలో చేరడం లేదని, అటువంటి వారిని గుర్తించి ధ్రువీకరణ పత్రాలు అందించి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. పరిపాలనాధికారి జీవీ కృష్ణారావు, ఈవో రమేష్‌బాబు పాల్గొన్నారు.